



మానవుడు - వాస్తవికత
WWW. lafinternational.org
www.biyn.org

మానవుడు - వాస్తవికత
ది లవ్ ఇన్ యాక్షన్ ఫెలోషిప్

# "మానవుడు - వాస్తవికత"

రచన :

ర్యాండి ఫిలిప్స్ U.S.A.,

అనువాదము :

బ్రదర్. డి. ఎఫ్రాయిమ్ M.A.,

**ది లవ్ ఇన్ యాక్షన్ ఫెలోషిప్**

బేతెస్థాగార్డెన్, పోస్ట్ బాక్స్ నెం. 9

నూజివీడు - 521 201

Website : www.lafinternational.org

Email : info@lafinternational.org

## మానవుడు - వాస్తవికత

Copy right © 2005 by **RANDY PHILLIPS** (U.S.A.)

*Copies : 3000.*

All rights reserved. No portion of this book may be reproduced in any form, except for brief quotations in reviews, without written permission from the publisher.

*This Book has been translated into Telugu Language with permission from the Author.*

Price : Rs. 15 /-

*Please contact for more Copies :*

**Bethesda Books,**
**Bethesda Garden,**
**Post Box No. 9,**
**Nuzvid - 521 201, Ph : 08656 - 232298**

# ముందుమాట

**మానవుడు - వాస్తవికత** - ఇందు చోటుచేసుకొనినవి దేవుడు, మానవుడు. మానవుని కొరకైన సృష్టి, దానిక్రమము, మానవుని యొక్క రూపకల్పన, కాల పరిధిలో కాలరాసుకున్న మానవుని యొక్క నైతిక పతనము.

ఇది గ్రహించిన మానవుడు నివృత్తి కొరకైన మానవ పరిజ్ఞానములో ఉద్ధరణ కొరకైన అన్వేషణలోని విధానములు.

ఇదే రీతిని మానవుని పతనస్థితిని తిరిగి ఉద్ధరించుట కొరకైన కోణములో దేవుడు మానవుని పట్ల సూచించిన విధానము దేవుడు తానే మానవుని పక్షముగా ఉద్ధరించుట కొరకై తానుగా సూచించిన నివృత్తి విదానము.

దేవుడు మానవుల యొక్క ఆధ్యాత్మిక పతన స్థితిని ఉద్ధరించుట కొరకైన మార్గమును మానవుడు అవగాహనలోనికి తెచ్చుకొను రీతిలోనే తన పరిజ్ఞానములో తన ఉద్ధరణకొరకైన అన్వేషణా విధానము సరికాదని గ్రహించుట. తన పరిజ్ఞానములోని అన్వేషణా విధానములో పరివర్తన రానిస్థితిని దేవుడు తానే సూచించిన విదానము ద్వారా సంపూర్ణమైన నివృత్తి పొంద గలిగిన వ్యత్యాసమును గ్రహించిన అనుభవము. వాదోపవాదములు ఇవ్వలేని లేక వాటిని అధిగమించిన స్వానుభవముతో కూడిన వ్యక్తిగత మార్పు తప్పక వాస్తవికత తన యందు కాగలదుగదా ! ఇట్టి స్వానుభవ అనుభూతికన్న మరియేమున్నది, వాస్తవికత అనగలిగిన వాస్తవం.

అదృశ్యుడైన దేవుడు - ఆత్మ స్వరూపియైన దేవుడు- సత్య స్వరూపియైన దేవుడు - అదృశ్య లక్షణములు గల దేవుడు ఆయనే పరలోకము. ఆయన ఎచట ఉండునో అదియే పరలోకము.

ఇప్పుడు మనమధ్య ఉన్నది, మనకు కనబడునది దేవుడు తాను సృజించుటకు ఆశించిన తన పక్షము నుండి తనదైన శాశ్వతత్వముతో కూడిన, తన దైన అదృశ్య ఆత్మను దృశ్యమైన అనగా ప్రకృతిసంబంధమైన అనగా రక్తమాంసముల మయమైన భౌతిక రూపమందు దైవరూపములో సృజించబడినవాడే ఈనాటి మానవుడు.

ఈ మానవుడు రెండు విధములైన వాడుగా ఉన్నాడు.

1) ప్రకృతి సంబంధియైన మానవుడు
2) ప్రకృతి సంబంధికాని మానవుడు

ఇక్కడ దేవుడు సృజించిన మానవుడు రెండు విధములుగా ఉన్నాడు.

భౌతికమైన మానవుడు అనగా ఏది భౌతికమో అది అశాశ్వితము. ఇక్కడ మానవునికి ప్రాప్తించిన స్థితి మనము ఎరిగి నట్లుగా "పుట్టుట గిట్టుట కొరకే". ఈ మానవుడు భౌతిక దేహముతో తాను చేయు ప్రతి నేరము యొక్క ఫలితము మానవుని యందున్న శాశ్వతత్వముతో కూడిన ఆత్మ మీద ప్రభావితమగుచున్నది. గాన భౌతిక దేహములో నుండగానే పాపనివృత్తి విధానము ద్వారా ఆ పాపాన్ని పరిహారము గావించుకొని తనదై నటువంటి శాశ్వత ఆత్మను పాప ఫలితమైన శిక్షయను మరణము నుండి రక్షించు కొనవలసియున్నది. అనగా పాపక్షమాపణ ద్వారా మరణములో నుండి జీవములోనికి దాటుట ద్వారా పాపపూరిత మైన మానవుడు తిరిగి పాపరహితునిగాను, భావరహితమైన మానవ జీవితము భావపూరితముగాను ఆరిపోయిన జ్యోతిని దీపముండగానే ఇంటిని చక్క పరచుకొను విధానము ద్వారా, నిస్సార జీవితమును సారవంతమైన జీవితము, వ్యక్తిత్వములోనికి - మానవ పరిధులలోని వనరులతో కాక, దైవ పరుధులలోని చర్య ద్వారా పరివర్తనా విధానాన్ని సాధ్యపరచుకొని ఈనాటి సమాజానికి ముందున్న తరాల వారికి వెలుగు దీపాలుగాను - పునాది రాళ్ళగాను - మాదిరి ముద్దలుగాను నుందుము గాక !.

అన్వేషీ.... మీ దృష్టి ఎదుట నిలిచి యున్న లేక మీరు చేయుచున్న పాప నివృత్తి కొరకైన అన్వేషణా విధానములో ఈ చిన్న పుస్తకము నందు సూచించబడిన, ప్రత్యక్ష మగుచున్న "నేనే మార్గము, నేనే సత్యము, నేనే జీవమునై యున్నాను" అని పలికిన ఈనాటి మనవాళికి తానుగా సూచించిన మార్గము చదువరులైన మీకును రక్షణ మార్గము కాగలదని నిరీక్షిస్తూ ఈ...నా.... పలుకులను మీ ముందుంచు చున్నాను.


**మీ... బండి. ఐజక్**

# అందరూ పాపం చేశారు!

## దేవుడు మానవుణ్ణి చేశాడు . . .

**ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. ఆది. 1:1.**
**దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను.**
**దేవుని స్వరూపమందు వాని సృజించెను.**
**స్త్రీనిగాను, పురుషునిగాను వారిని సృజించెను.**


ఆదియందు దేవుడే భూమిని, ఆకాశాన్ని కలుగజేశాడు. మానవుని తన స్వంత పోలికలో చేశాడు. అంతకు ముందే గ్రహాలను, వృక్షాలను చేపలను, పక్షులను, సమస్త భూజంతువులను సృష్టించాడు కాని మానవుణ్ణి మాత్రమే తన స్వంత పోలికతో చేశాడు.



## మానవుడు జీవాత్మ...

**దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని**
**నాసికారంధ్రములలో జీవవాయువును**
**ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. ఆది. 2:7.**

దేవుని సృష్టి అంతటిలో మానవుడు ఎంతో శ్రేష్టుడు. మానవునిలో తన జీవవాయువును ఊదాడు. జంతువులకంటే భిన్నంగా దేవుడు మానవుని చేశాడు. అతడు భౌతిక శరీరం మాత్రమే కాదు జీవాత్మను కలిగి ఉన్నాడు.



## దేవుని ఆజ్ఞ...


**మరియు దేవుడైన యెహోవా చూపునకు రమ్యమైనదియు**
**ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోటమధ్యను**
**జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి**
**మొలిపించెను. ఆది. 2:9.**



**మరియు దేవుడైన యెహోవా**
**నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును**
**దాని కాచుటకును దానిలో ఉంచెను.**
**మరియు దేవుడైన యెహోవా**
**- ఈ తోటలోనున్న ప్రతి వృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును;**

**అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు**
**వృక్ష ఫలములను <u>తినకూడదు</u>; నీవు వాటిని తినుదినమున**
**నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను.**
**ఆది. 2:15-17.**

దేవుడు ఏదేను వనములో పలురకాల వృక్షాలతో ఒక తోటను నాటాడు. ఆ యొక్క తోటమధ్యలో రెండు ప్రాముఖ్యమైన వృక్షాలున్నాయి. ఒకటి జీవవృక్షము రెండవది మంచిచెడ్డలతెలివినిచ్చు వృక్షము. దేవుడు ఆ అందమైన చెట్లకున్న ప్రతిఫలాన్ని నీవు నిరభ్యంతరంగా తినవచ్చని చెప్పాడు. అయితే ఈ రెండు ప్రాముఖ్యమైన చెట్లలో ఒకటైన మంచిచెడ్డలతెలివినిచ్చు వృక్షఫలాన్ని నీవు **"తినకూడదు!"** అని చెప్పాడు. దేవుడు ఆ చెట్టుఫలాన్ని నిషేధించటం మాత్రమే కాదు. దానిని తిను దినమున నీవు తప్పక మరణిస్తావు అని చెప్పాడు.



## మానవుడు దేవునికి అవిధేయుడయ్యాడు...

**స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచిదియు,**

**కన్నులకు అందమైనదియు, వివేకమిచ్చు రమ్యమైనదియునై యుండుట**

**చూచినప్పుడు ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని**

**తనతోపాటు తన భర్తకును ఇచ్చెను,**

**అతడుకూడ తినెను;**

**ఆది 3:6.**

ఆ పండుయొక్క రమ్యమైన ఆకారాన్ని చూచినప్పుడు అది నిజంగా జ్ఞానాన్నిస్తుందని నమ్మకం కలిగింది, సర్పముచేత ప్రేరేపించబడి, మోసగించబడిన తర్వాత అమె ఆ పండును తిన్నది. అప్పుడు ఆమె తిని కొన్నింటిని తన భర్తకు యిచ్చింది అతడు కూడా తిన్నాడు.

కాని గుర్తుంచుకోండి, దేవుడు చెప్పాడు...

"ఆ వృక్షఫలము తినుదినమున" - "నిశ్చయముగా చచ్చెదవు"

ఆది 2:17.

ఆదాము తిన్నాడు - కానీ మరణించాడా ?

లేఖనమేమి చెబుతోంది ?

రోమా. 4:3. a



## అతడు మరణించాడా?

**అప్పుడు వారిద్దరి కన్నులు తెరవబడెను;**

**వారు తాము దిగంబరులమని తెలుసుకొని**


**అంజూరపు ఆకులు కుట్టి**

**తమకు కచ్చడములను చేసుకొనిరి. ఆది. 3:7.**

వారు చనిపోయారా? వారి కళ్లు తెరవబడ్డాయి. వారు అంజూరపు ఆకులను కుట్టి బట్టలుగా ధరించారు. భౌతికంగా వారు జీవించి క్షేమంగానే ఉన్నారు. ఆదాము హవ్వలు శారీరకంగా మరణించలేదని మనకు అర్థమవుతోంది.
దేవుడు స్పష్టంగా చెప్పాడు.

**" నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు"**

**ఆది 2:17.**




## మానవుని ఆధ్యాత్మిక మరణము

**చల్లపూట ఆదామును అతని భార్యయు తోటలో సంచరించున్న దేవుడైన యెహోవా స్వరమునువిని, దేవుడైన యెహోవా ఎదుటికి**

**రాకుండ తోటచెట్ల మధ్యను దాగుకొనగా,**

**దేవుడైన యెహోవా ఆదామును పిలిచి - నీవు ఎక్కడ ఉన్నావనెను?**

**అందుకతడు తోటలో నీ స్వరము విన్నప్పుడు**

**దిగంబరిగా ఉంటిని గనుక భయపడి దాగుకొంటిననెను.**


**ఆది 3:8-10.**

దయచేసి గమనించండి. వారు దేవుని ఆజ్ఞకు అవిధేయులు కాకముందు ఎలావున్నారో వాక్యం స్పష్టంగా చెబుతోంది. ఆది 2:25.

**"అప్పుడు ఆదామును అతని భార్యయు దిగంబరులుగా ఉండిరి.**

**అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి".**

ఇప్పుడు, వారు నిషేధింపబడిన ఫలాన్ని తిన్న తర్వాత వారిరువురు తాము దిగంబరులమని గ్రహించి కచ్చడాలు చేసుకుని దేవుని సన్నిధినుండి దాగుకొన్నారు. దేవుని పిలుపు విన్నప్పుడు ఆదాము హవ్వలు భయపడ్డారు. వారిలో ఖచ్చితంగా సంభవించిన ఆ మార్పు కేవలం భౌతికమైనది కాదు, అంతరంగంలోనిది. అవును, వారు లోపల చనిపోయారు. దేవుడు చెప్పినట్లుగా వారు చనిపోయారు. అయితే అది శరీరమరణం కాదుగాని ఆత్మీయ మరణం. (ఎఫెసీ 2:5, కొలస్సీ 2:13).






బైబిలు మరోచోట ఇలా చెబుతోంది.

మీరు ..... చచ్చినవారై యుండగా .... ఎఫెసీ 2:1.
మీరు ...... మృతులైయుండగా ...... కొలస్సీ 2:13.

## ఆదాము కుమారుని సంగతేమిటి ?


**ఆదాము నూట ముప్పది యేండ్లు బ్రదికి**

**తన పోలికెగా తన స్వరూపమున**

**కుమారుని కని అతనికి షేతు అను పేరు పెట్టెను.**

**ఆది. 5:3.**

ఆదాము తన కుమారుని కన్నాడు. అయితే ఆ బిడ్డ తన తండ్రియైన ఆదాము రూపు రేఖల్లోనే పుట్టాడని వ్రాయబడింది.




ఆదాము దేవుని పోలికలో సృష్టించబడ్డాడు. షేతు తన తండ్రియైన ఆదాము స్వరూపమందు ఆదాము పోలికలో ఆధ్యాత్మిక మరణంతో జన్మించాడు. కాబట్టి షేతు పుట్టుకతోనే ఆధ్యాత్మికంగా మరణించియున్నాడు.

## ఇదే సత్యం మానవులందరికి వర్తిస్తుంది.

ఏమి జరిగిందో పూర్తిగా అర్థంచేసుకోవాలంటే మనం రోమా 5:12 చూడాలి.

ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపము<br>పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో,<br>అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున<br>మరణము అందరికిని సంప్రాప్తమాయెను.<br>రోమా 5:12.

ఆదామను ఒక మనుష్యుని ద్వారా పాపము లోకములో ప్రవేశించింది. దాని ఫలితం ఆధ్యాత్మిక మరణం, ఈ ఆధ్యాత్మిక మరణం మానవులందరికి సంప్రాప్తించింది. ఆదాము సంతతియైన ప్రతీ మానవుడు ఆధ్యాత్మిక మరణంతోనే ఈ లోకంలో పుడుతున్నాడు.

## నీక్కూడా ఇదే సత్యం వర్తిస్తుంది.



తండ్రి

కుమారుడు

మనుమడు

ఆదాము దేవునికి వ్యతిరేకి అయినందున అతని సంతానసంబంధులందరికి ఏం జరిగిందో ఈ క్రింది మూడు వచనాలు తెలియజేస్తున్నాయి.

అయితే అపరాధము కలిగినట్టు<br>కృపావరము కలుగలేదు.<br>ఎట్లనగా ఒకని అపరాధమువలన అనేకులు<br>చనిపోయినయెడల<br>మరి యెక్కువగా దేవుని కృపయు,<br>యేసుక్రీస్తను ఒక మనుష్యుని కృపచేతనైన<br>దానమును,



అనేకులకు విస్తరించెను. రోమా 5:15.<br>కాబట్టి తీర్పు ఒక్క<br>అపరాధమూలమున వచ్చినదై, మనుష్యుల కందరికిని శిక్షావిధి<br>కలుగుటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్య కార్యమువలన<br>కృపాదానము<br>మనుష్యులకందరికిని జీవప్రదమైన<br>నీతి విధింపబడుటకు కారణమాయెను. రోమా 5:18.<br>ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు<br>పాపులుగా<br>ఏలాగు చేయబడిరో, అలాగే ఒకని విధేయతవలన అనేకులు<br>నీతిమంతులుగా<br>చేయబడుదురు. రోమా 5:19.

ఆదాము శరీర సంబంధులందరు ఆధ్యాత్మికంగా మృతులు మాత్రమే కాదు, వారు శిక్ష విధించబడి లేఖనాలలో దేవుని చేత పాపులు అని పిలువబడుతున్నారు. దయచేసి గమనించండి. ఈ పరిస్థితి ఒకని అవిధేయత ద్వారా మాత్రమే కలుగలేదు. లేఖనము ఈ రీతిగా సెలవిస్తుంది.

| | |
|---|---|
| ఒక వ్యక్తి అపరాధం ద్వారా | అందరూ మరణించారు. |
| ఒక వ్యక్తి అపరాధం వల్ల | అందరికి శిక్ష విధించబడింది. |
| ఒక వ్యక్తి అవిధేయతవల్ల | అందరూ పాపులయ్యారు. |

ఆదాముతో మనకున్న సంబంధం మనలను ఆధ్యాత్మికంగా మృతులను చేస్తే...<br>ఆదాముతో మనకున్న సంబంధం మనకు శిక్షా విధికి కారణమైతే ...<br>ఆదాముతో మనకున్న సంబంధం మనలను పాపులుగా చేసింది.<br>మనకు ఆదాముతో ఈ సంబంధం ఎలా ఏర్పడింది?

సమాధానం మన <u>పుట్టుకతోనే</u>

నేను పాపములో పుట్టినవాడను పాపములోనే
నా తల్లి నన్ను గర్భము ధరించెను.
కీర్తన 51:5.

మనం తల్లి గర్భములో పడ్డప్పుడే ఆదాముతో మనకు బాంధవ్యం ఏర్పడింది. మనకు రెండు కళ్ళు, ఒక ముక్కు లేఖనానుసారంగా -- మృతమైన ఆత్మ, మనందరికీ ఇవే ఉన్నాయి. మనం తల్లి గర్భంలో పిండముగా ఉన్నప్పుడే మానవ జాతిలో లెక్కించబడిన మరుక్షణంలోనే నీవు ఆదాము సంబంధివి,

మరణంతో, శిక్షావిధితో, ఉన్న పాపివి.

## ఇలాగు వ్రాయబడి ఉంది.

ఆదాము సంబందిగా పుట్టిన, భౌతిక మానవుని స్థితిని గురించి దేవుడీవిధంగా చెబుతున్నాడు.

వివేకము కలిగి దేవుని వెదకువారు కలరేమో అని
యెహోవా ఆకాశమునుండి చూచి నరులను పరిశీలించెను.
వారందరు దారి తొలగి బొత్తిగా చెడియున్నారు
మేలుచేయువారెవరును లేరు, ఒక్కడైనను లేడు.
కీర్తన 14:2-3.

పాపము చేయక మేలు చేయుచుండు
నీతిమంతుడు భూమి మీద ఒకడైనను లేడు.
ప్రసంగి 7:20.

మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి. . .
యెషయా 53:6.



మేమందరము అపవిత్రులవంటివారమైతిమి
మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలె నాయెను
మేమందరము ఆకువలె వాడిపోతిమి
గాలివాన కొట్టుకొనిపోవునట్లుగా మా దోషములు మమ్మును
కొట్టుకొనిపోయెను.
యెషయా 64:6.

ఇందునుగూర్చి వ్రాయబడినదేమనగా - నీతిమంతుడు లేడు,
ఒక్కడును లేడు గ్రహించువాడెవడును లేడు.
దేవుని వెదకువాడెవడునులేడు.
అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి.
మేలుచేయువాడు లేడు, ఒక్కడైనను లేడు.
రోమా 3:10-12.

మీరు వాటిని చేయుచు,
వాయుమండల సంబంధమైన అధిపతిని,
అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించుశక్తికి అధిపతిని
అనుసరించి,
యీ ప్రపంచ ధర్మముచొప్పున మునుపు నడుచుకొంటిరి.
వారితో కలిసి మనమందరమును శరీరముయొక్కయు
మనస్సుయొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు,
మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు,
కడమ వారివలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు
పాత్రులమైయుంటిమి.

మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత మనలను క్రీస్తుతోకూడ బ్రతికించెను.

ఎఫెసీ 2:2,3,5.

మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక యుండుటవలనను, మీరు మృతులై యుండగా,

కొలస్సీ 2:13.

అందరూ పాపం చేశారు...

ముగింపు, ఒక మనుష్యుని ద్వారా పాపం ఈ లోకంలో ప్రవేశించింది. పాపం ద్వారా మరణం వచ్చింది. ఆ మరణం మానవులందరికి సంప్రాప్తమైంది.

ఈ కారణం చేత మానవజాతి యావత్తు

. ఆధ్యాత్మికంగా మరణించింది
. శిక్షావిధిలో ఉంది
. పాపులయ్యారు

కాబట్టి మనకు రక్షకుడు అవసరమైయున్నాడు!



# పాపము = మరణము

పాపము దేవునికి మానవుని దూరపరచింది.

మీ దోషములు మీకు మీ దేవునికిని అడ్డుగా వచ్చెను.
మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను
గనుక ఆయన ఆలకింపకున్నాడు.

యెషయా 59:2.

పాపము దేవుణ్ణి మానవుణ్ణి వేరుపరచింది. మానవుడు బౌతికంగా పాపి కాబట్టి ఈ ఎడబాటును ఈ విధంగా ఉదహరించవచ్చు:




## అందరూ పాపం చేశారు...

"అందరు పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు."

రోమా 3:23.

ఆదాము అవిధేయత ఫలితంగా శిక్షావిధికి కారణమైన మరణం సంభవించింది. ఈ సత్యం సార్వజనీనమైనది. జాతి, మత, సామాజిక ఆర్థిక కారణాలేవైనా అందరికీ ఇదే సత్యం వర్తిస్తుంది.

**అందరూ పాపం చేశారు...**

మానవ జాతి యావత్తు ఉద్భవించిన అవస్థను ఈ విధంగా పిలవవచ్చు




## అందరూ పొందలేక పోయారు...


**"అందరు పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు."**

**రోమా 3:23.**

అందును బట్టి ఆదాము సంబంధులైన మానవులందరు, ప్రతి ఒక్కరూ శిక్షావిధిలో, పాపులై మరణించి దేవుడు ఆశించినస్థాయిని పొందకుండా పోయారు.

**దేవుని మహిమ**

**అందుకొనే అర్హత ఎవరికి లేకుండా పోయింది**



## పాపము వలన వచ్చు జీతము మరణము

**ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము,**

**అయితే దేవుని కృపావరము**

**మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము.**

**రోమా 6:23.**

ఈ వచనం మనకు పాపం వలన కలిగే ప్రతిఫలం లేక ఫలితం మరణమని చెబుతోంది. ఇక్కడ మనం "మరణం" అంటే ఏంటో తెలుసుకోవాల్సి ఉంది. మరణం అనే మాట మన ఆధ్యాత్మిక చచ్చినస్థితిని చూపుతోంది.

**"మనము మన అపరాధములచేత చచ్చినవారమై యుండినప్పుడు..."**

**ఎఫెసీ 2:5.**

ఏమైతేనేం ఇక్కడ రోమా 6:23 ఈ మరణాన్ని నిత్యమరణమని వర్ణిస్తోంది.

**"...ఈ అగ్నిగుండము రెండవ మరణము..."**

**ప్రక. 20:14-15.**

## రెండవ మరణము

**మరణమును మృతులలోకమును అగ్నిగుండములో పడవేయబడెను;**
**ఈ అగ్నిగుండము రెండవ మరణము.**
**ఎవని పేరైనను జీవగ్రంధమందు వ్రాయబడినట్టు కనబడనియెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను.**

**ప్రక 20:14-15.**

ఇంకా ఆత్మీయంగా మరణించిన స్థితిలో ఉన్నవారు, జీవగ్రంధములో పేరు వ్రాయబడని వారు చనిపోయినప్పుడు అగ్నిగుండములో వేయబడతారు.




లేఖనము ఈ మాటను ఎప్పుడు చెబుతోందంటే

**"పాపమువలన వచ్చు జీతము మరణము."**

ఈ మరణం <u>రెండవ మరణాన్ని</u> సూచిస్తోంది.


అది అగ్నిగంధకాలతో మండే గుండం.

## మన మురికి వస్త్రాలు

దేవుని అవసరాన్ని గుర్తించిన అనేకమంది దేవునితో కోల్పోయిన సంబంధాన్ని నెలకొల్పుకోవడానికి "ఏదోఒకటి" చేయడానికి ప్రయత్నిస్తారు. వారు దేవునికి తమకు ఉన్న ఆ అడ్డంకిని తొలగించుకోడానికి ఓ వంతెనను నిర్మించుకోజూస్తారు. కొంత మంది ఇతరులకు సహాయపడుతూ, ధర్మ కార్యాలు చేస్తూ, పేదలకు సహాయపడుతూ, మంచిపనులు చేస్తుంటారు. కొంతమంది మత సంబంధమైన అభ్యాసాలు చేస్తూ పూజాకార్యక్రమాలకు హాజరవుతూ ప్రార్థనలు ఉపవాసాలు చేస్తుంటారు. కొంతమంది మత ఆచారాలు అనగా బాప్తీస్మము తీసుకోవడం, ప్రభువు బల్లలో పాలుపొందటం వంటివిచేస్తూ తాము దేవుని శిక్షావిధిక్రింద వచ్చిన స్థితిలో లేమని భావిస్తుంటారు. మన దృష్టిలో నీతికార్యాలైన వీటిని చేస్తూ దేవుని సమీపించినపుడు,
వీటిని "మురికి గుడ్డలు" అని ఈ క్రింది వచనములో అంటున్నాడు.



**"మేమందరము అపవిత్రులవంటివారమైతిమి**
**మా క్రియలన్నియు మురికిగుడ్డవలె నాయెను**
**మేమందరము ఆకువలె వాడిపోతిమి**
**గాలివాన కొట్టుకొనిపోవునట్లుగా**
**మా దోషములు మమ్మును కొట్టుకొనిపోయెను"**
**యెషయా 64:6.**




## క్రియల వల్ల కాదు

మానవుడు ఏదైనా ఒక పని లేదా కొన్నికార్యాలు చేయటం ద్వారా తన పాపస్థితినుండి తన్ను తాను రక్షించుకోగలడా? పరిశుద్ధ దేవుని ఎదుట తన మీద ఉన్న శిక్షావిధిని తీసివేసుకొని ఆధ్యాత్మికజీవాన్ని పొందగలడా? లేఖనం ఏమి చెబుతోంది?

**మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు;**
**ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.**
**ఎఫెసీ 2:8-9.**

"మీవలన కలిగినది కాదు"

మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను.
ఆ పరిశుద్ధాత్మను మనరక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా మనమీద సమృద్ధిగా కుమ్మరించెను.
తీతు 3:5-6.

" క్రియలమూలముగా కాదు"

"పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచువానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది"
రోమా 4:5.

" క్రియలమూలముగా కాదు విశ్వాసము ద్వారానే"

అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది కాదు; కానియెడల కృప ఇకను కృప కాకపోవును.
రోమా 11:6.

" క్రియల ద్వారా కాదు"

లేఖనముల ప్రకారము ఏ కార్యమువల్లగాని, క్రియలవల్ల కాని, భక్తివల్లగాని మానవుడు దేవునియెదుట తన్నుతాను అంగీకార యోగ్యునిగా చేసుకోలేనిస్థితిలో ఉన్నాడు. తాను స్వభావసిద్ధంగా అపరిశుద్ధుడుగా ఉన్నాడు. తన నీతిక్రియలన్ని మురికిగుడ్డలవలె ఉన్నాయి. అతడు బలహీనుడుగాను తన్ను తాను రక్షించుకోలేని నిస్సహాయుడుగాను ఉన్నాడు. అతడు నశించిపోయాడు. అతడు సహాయము కొరకు దేవునివైపే చూడవలసి ఉంది. తాను ఏదైనా చేయాలని ప్రయత్నించినపుడల్లా ఏం జరిగిందో వ్రాయబడిఉంది.




" . . . మీవలన కలిగినది కాదు . . ."

" . . . క్రియలమూలముగా కాదు . . . "

" . . . మనము నీతిననుసరించి చేసిన దానివల్ల కాదు . . ."

" . . . మా నీతిక్రియలన్నియు మురికి గుడ్డలవలె నాయెను . . . "




## పాపము వలన మరణము

ముగింపు, మానవజాతి సంబంధులందరూ :

- అందరూ దేవుని నుండి వేరుచేయబడి ఆధ్యాత్మిక మరణంతో జన్మిస్తున్నారు, అందువలన ఆయన మహిమను పొందలేక పోతున్నారు.
- క్రీస్తును అంగీకరించకుండా మరణించి "రెండవ మరణము" అయిన అగ్నిగంధకాలతో మండే గుండంలో పడుతున్నారు.
- వారిని రక్షించవలసిన నీతిక్రియలన్నియు దేవుని యెదుట మురికి గుడ్డలవలె నున్నాయి. రక్షించుకోవడానికి తామేమి చేయలేని అయోగ్య స్థితిలో ఉండిపోయారు.

నిజంగా మనకొక రక్షకుని అవసరం ఉంది.

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను

# క్రీస్తు మనకోసం మరణించాడు.

కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు
విశ్వాసముంచు ప్రతివాడును నశింపక
నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.
లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు
తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.
ఆయనయందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు;
విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు
విశ్వాసముంచలేదు
గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను".


**యోహాను 3:16-18.**

రక్తము లేకుండా ఏ వ్యక్తీ జీవించలేడు. రక్తము జీవానికి మూలము (నిత్యజీవం), మానవుడు పాపము వలన జీవము కోల్పోయాడు. పాపి తిరిగి జీవము పొందగోరినట్లయితే రక్తము తనకు దానము చేయబడాలి ఆ రక్తం మరణము లేదా పాపము లేనిదై యుండాలి పాప రహితుడు క్రీస్తు మాత్రమే. అందుకే యేసు రక్త దానము చేశారు. రక్తమును పోలిన వాటిలో బాహ్య అలంకారము మానవుని శుద్ధి చేయదు కాని హృదయమందు చర్య జరిగినప్పుడు మానవుడు నిత్యజీవము పొందుతాడు.

దేవుడు మానవులను ప్రేమించి పాపులైనవారితో సమాధానపడటానికి ఆయన తన కుమారుని ఈ లోకానికి పంపాడు.

ఆయన తన మరణం ద్వారా పాపవిమోచనా క్రయధనాన్ని చెల్లించాడు.






## క్రీస్తు మరణించి, సమాధి చేయబడి, తిరిగి లేచాడు...

"నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని.
అదేమనగా లేఖనముల ప్రకారము
క్రీస్తు మన పాపములనిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను,
లేఖనముల ప్రకారము మూడవదినమున లేపబడెను. "

**1కొరింథి 15:3-4.**

క్రీస్తు మన పాపాల నిమిత్తం మరణించి, పాతిపెట్టబడటమే కాదు. మూడవదినాన్న తిరిగి మరణంనుండి బ్రతికింపబడ్డాడు. క్రీస్తు యొక్క పునరుత్థానశక్తి వలన మనము కూడా పాపము మీద సంపూర్ణ శక్తిని పొందియున్నాము. మనము కూడా ఆయనను పోలి పరిశుద్ధ జీవితము జీవించే కృపను పొందాము.

**"...ఆయన లేచియున్నాడు..."**

**మత్తయి 28:6.**

**"... దేవుడాయనను లేపాడు ... "**

**అపో. 10:40.**

"... దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెను ..."

అపో. 13:30.

తరువాత ఆయన ఈ భూమిమీద 40 రోజులు తన శిష్యులతో సంచరించాడు. ఆయన పరలోకానికి కొనిపోబడ్డాడు.


"... వారు చూచుచుండగా .. ఒక మేఘమాయనను కొనిపోయెను ..."

అపో. 1:9.

"... ఈ యేసును దేవుడు లేపెను..

దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడెను..."

అపో. 2:32,33.



## క్రీస్తే... ఏకైక మార్గం

"యేసు నేనే మార్గమును సత్యమును, జీవమును;

నా ద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు".

యోహాను 14: 6.



" దేవుడు .. క్రీస్తునందు లోకమును తనతో

సమాధానపరచుకొనుచు... "

2 కొరింథీ 5:19.

మరి ఎవనివలనను రక్షణ కలుగదు;

ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని,

ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ

పొందలేము అనెను.

అపో. 4:12.


యేసుక్రీస్తు ఆయన రక్తము చిందించి మరణించి సమాధి చేయబడి పునరుత్థానుడై లేచుట ద్వారా శిక్షావిధిలో ఉన్న పాపులకు దేవునితో సమాధానపడి క్షమించబడుటకు ఒక మార్గాన్ని ఏర్పరచాడు.

యుగాల తరబడి మానవుడు ఈక్షణంవరకు ఇంకా పాపపు అవస్థలనుండి విముక్తి పొందుటకు ఇతర దేవుళ్ళను పూజిస్తూ ఆశ్రయిస్తూనే ఉన్నాడు.

అయితే దేవునియొక్క పునాది స్థిరముగా ఉన్నది.

"...యేసుప్రభువు చెప్పాడు నేనే మార్గమును, సత్యము, జీవమునై యున్నాను. నా ద్వారా తప్ప తండ్రి దగ్గరకు ఎవరూ రాలేరు. "

"రక్షణ మరి ఏ నామమున లభించదు.. ఈ నామముననే మనము రక్షణపొందాలి"




## మరణమునుండి జీవమునకు మార్గము

**నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు**
**నిత్య జీవము గలవాడు;**
**వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి**
**జీవములోనికి దాటియున్నాడని**
**మీతో నిశ్చయముగా చెప్పచున్నాను.**
**యోహాను 5:24.**

యేసు తన మాటలువిని ఆయనయందు విశ్వాసముంచేవానికి ఈవాగ్దానం చేస్తున్నాడు. అతడు ఈ క్రింది వాటిని స్వతంత్రించుకుంటాడు.

**1. నిత్యజీవము**

ఈ జీవము కొనసాగుతూనే ఉంటుంది, దానికి అంతం లేదు, నిత్యత్వంలోగుండా కొనసాగుతుంది. భౌతికంగా మనం మరణించినప్పటికి ఈ వాగ్దానం ప్రకారం, మనం జీవిస్తూనే ఉంటాము. ఇది ఎటువంటి జీవం? నిత్యజీవం.

**2. తీర్పులేదు.**

రోమా 5:18లో దేవుడంటున్నాడు
అందువల్ల ఒకడు(ఆదాము) చేసిన పాపంవల్ల ప్రజలందరికి శిక్షవిధించబడింది.



అదేవిధంగా ఒక(యేసుక్రీస్తు) నీతికార్యాన్ని చేయడం వల్ల అందరూ శిక్షను తప్పించుకొని అనంతజీవితం పొందుటకు
మార్గం ఏర్పడింది.
యేసుక్రీస్తునందు విశ్వాసముంచటం ద్వారా పుట్టుకతో మనమీద ఉన్న శిక్షావిధి కొట్టివేయబడుతుంది.

3. "…. మరణమునుండి జీవానికి దాటియున్నాడు. "

గుర్తుంచుకోండి, మానవుడు ఆధ్యాత్మిక మరణంతో పుట్టాడు. అయితే ఈ వాగ్దానాన్నిబట్టి యేసునందు విశ్వాసముంచటం ద్వారా అతని ఆత్మ నిత్యజీవం పొందుతుంది.

**అయినను దేవుడు కరుణాసంపన్నుడైయుండి, మనము మన**
**అపరాధములచేత చచ్చినవారమై**
**యుండినప్పడు సయితము మనయెడల చూపిన తన మహా ప్రేమచేత**
**మనలను క్రీస్తుతోకూడ బ్రదికించెను.**
**కృపచేత మీరు రక్షింపబడియున్నారు.**
**ఎఫెసీ 2:5.**

**అపరాధముల వలనను, శరీరమందు సున్నతిపొందక**
**యుండుటవలనను,**
**మీరు మృతులై యుండగా. . . . . మన అపరాధములనన్నిటిని క్షమించి,**
**ఆయనతో కూడ మిమ్మును జీవింపచేసెను;**
**కొలస్సీ 2:13.**

## ముగింపు

- **యేసుక్రీస్తు మన పాపరుణం చెల్లించటానికి మరణించాడు.**
- **ఆయన సమాధి చేయబడి, మూడవదినాన తిరిగి లేచి పరలోకానికి ఆరోహణుడైనాడు.**
- **మరణమనే శిక్షావిధిక్రింద ఉన్న మానవులు రక్షించబడటానికి ఆయనే ఏకైక మార్గం.**
- **మరణం తర్వాత జీవితాన్ని ఆయన వాగ్దానం చేసాడు. తీర్పులేదు, మనపాపాలకు శిక్షలేదు. మనమిక ఎంతమాత్రము ఆత్మీయ మృతులముగా ఉండనక్కరలేదు. మన ఆత్మలో జీవాన్నిపొందగలము.**

# ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము...

లేఖనాల ప్రకారం మానవజాతి యావత్తు ఆత్మీయకంగా మృతమైంది. పాపాన్ని బట్టి దేవుని నుండి వేరుచేయబడి శిక్షావిధిక్రింద ఉన్నారు. క్రీస్తునంగీకరించకుండా వారు మరణించినట్లయితే అగ్నిగంధకాలతో మండుగుండమైన "రెండవ మరణము" ను అనుభవించవలసి ఉంది. మనయొక్క నీతిక్రియలన్నియు మురికిగుడ్డలవంటివని దేవుడు చెప్పినందున, మానవుడు తన్ను తాను రక్షించుకోలేని పూర్తి నిస్సహాయస్థితిలో పడిపోయాడు. సహాయము చేయువారులేరు. నిరీక్షణలేదు. అయితే దేవుడు తన కృపను బట్టి ప్రభువైన యేసుక్రీస్తును ఈలోకానికి పంపాడు. ఆయన తన మరణంద్వారా పాపరుణమంతటిని తీర్చివేశాడు. సమాధిచేయబడ్డాడు. తిరిగి మూడవదినాన లేచి ఆరోహణుడై పరలోకానికి వెళ్ళాడు. ఆయనే ఏకైక మధ్యవర్తిగా పాపాలనుండి విముక్తికలిగించాడు. యేసుక్రీస్తు మాత్రమే మరణించి శిక్షావిధిక్రింద ఉన్న పాపుల రక్షణకు ఏకైకమార్గమైనాడు. ఆయన మరణం తర్వాత జీవాన్ని వాగ్దానం చేశాడు. తీర్పులేదు, ఆధ్యాత్మికమరణం ఇంక ఎంతమాత్రమును లేదు. ఈ భౌతిక శరీరంలో ఆత్మీయజీవాన్ని కలిగియున్నాడు. ఆత్మలో తిరిగిజన్మించి నూతన జీవాన్ని పొందుటకు మానవుడు ఏం చేయగలడు?

## ఆయనను నమ్ము...

వారు మేము దేవుని క్రియలు జరిగించుటకు మేమేమి చేయవలెనని ఆయననడుగగా యేసు - ఆయన పంపినవానియందు విశ్వాసముంచుటయే దేవునిక్రియ అని వారితో చెప్పెను. యోహాను 6:28,29.



"...విశ్వాసముంచువాడు నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

యోహాను 3:16.


"...విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు. విశ్వసింపనివాడు దేవుని అద్వితీయకుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక.."

యోహాను 3:18.

"..విశ్వసించువాడే నిత్యజీవము గలవాడు..అని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.." యోహాను 6:47.

"..అయ్యలారా రక్షణపొందుటకు నేనేమి చేయవలెను. అందుకు వారు ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము. అప్పుడు నీవును నీ ఇంటివారును రక్షణపొందుదురు." యోహాను 16:31.

"ఆయన ఆజ్ఞ ఏదనగా - ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నామమును ఒప్పుకొని.." 1యోహాను 3:23.



నా మాటలు విని నన్ను పంపినవానియందు శ్వాసముంచు...

"నా మాట విని నన్ను పంపినవానియందు


విశ్వాసముంచువాడు నిత్యజీవముగలవాడు

వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి

జీవములోనికి దాటియున్నాడని

మీతో నిశ్చయముగా చెప్పచున్నాను."

యోహాను 5:24.




" తన్ను ఎందరంగీకరించిరో వారికందరికి అనగా తననామమందు

విశ్వాసముంచినవారికి దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము

అనుగ్రహించెను. వారు దేవుని వలన పుట్టినవారే గాని రక్తమువలననైనను

శరీరేచ్ఛలవలననైనను మానుషేచ్ఛవలననైనను పుట్టినవారు కారు."

యోహాను 1:12,13.

"యేసుక్రీస్తు అందరికి ప్రభువు" ....



మీరు మ్రానున వ్రేలాడదీసి చంపిన ఆయనను దేవుడు మూడవ

దినమున లేపెను.

ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన

నామము మూలముగా పాపక్షమాపణ పొందునని ప్రవక్తలందరు

ఆయనను గూర్చి సాక్షమిచ్చుచున్నారు...

(అ.పో. 10:36,40,43,).

చంపబడిన .. యేసును . . దేవుడు మృతులలోనుండి లేపెను.

మీకు ఈయన ద్వారానే పాపక్షమాపణ ప్రచురమగుచున్నది. . .

మోషేధర్మశాస్త్రమువలన ఏ విషయములలో నీతిమంతులుగా

తీర్చబడలేక పోతిరో . . "

(అ.పో. 10:36,40,43, 13:29,38.)

"నీ హృదయమందు విశ్వసించినయెడల, రక్షణ కలుగునట్లు నీ నోటితో

ఒప్పకొనుము.

రోమా 10: 9,10.

**లేఖనాల్లో వ్రాయబడిన విధంగా, హృదయంలో**

**విశ్వసించినవాడే దేవునిదృష్టిలో నీతిమంతుడు.**

"యేసుక్రీస్తు అందరికి ప్రభువు" ....

మీరు మ్రానున వ్రేలాడదీసి చంపిన ఆయనను దేవుడు మూడవ

దినమున లేపెను.

ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన

నామము మూలముగా <u>పాపక్షమాపణ</u> పొందును...

మీకు ఈయన ద్వారానే <u>పాపక్షమాపణ</u> ప్రచురమగుచున్నది.

(అ.పో. 10:36,40,43,).

దేవునితో సమాధానపడుడని క్రీస్తు పక్షముగా బతిమాలు

కొనుచున్నాము.

2 కొరింథి. 5:20.

ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు;

వినువాడును రమ్ము అని చెప్పవలెను;

దప్పిగొనిన వానిని రానిమ్ము;

ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.

ప్రకటన 22:17.



నీవు రక్షణ పొందావా? నీవెలా తెలుసుకున్నావు? నీవు రక్షించబడ్డానని అభిప్రాయపడుతున్నావా? లేక రక్షించబడ్డానను కుంటున్నావా? రక్షించబడ్డావని సరిగ్గా గ్రహించావా? ఈ వచనభాగాన్ని పరిశీలించు...

**యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును,**

**నమ్మి ఆయన నామమందు**

**జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను.**

**దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచునట్లు . .**

**1 యోహాను 5:13.**

మీరు గత కాలపు అనుభూతులు ఉద్రేకాలమీద ఆదారపడటం కంటే మారని మార్పులేని అమోఘమైన దేవుని వాక్యం మీద ఆదారపడటం మంచిది. యోహానంటున్నాడు మీరు తెలుసుకొని నిత్యజీవం పొందునట్లు ఈ విషయాలు వ్రాస్తున్నాను. ఇంకా ఇలాగు వ్రాయబడిఉంది.

ఘనతవహించిన థెయోఫిలా, ఆరంభమునుండి కన్నులారా చూచి

వాక్యసేవకులైనవారు మనకు అప్పగించిన ప్రకారము మనమధ్యను

**నెరవేరిన కార్యములనుగూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు గనుక నీకు ఉపదేశింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదటనుండి తరచి పరిష్కారముగా తెలిసికొనియున్న నేనును నీ పేరట వాటినిగూర్చి వరుసగా రచించుట యుక్తమని యెంచితిని.**

**లూకా 1:3-4.**

లూకా వ్రాస్తున్నాడు తాను కండ్లారా చూసిన సంఘటనలను తనకు భోదించబడిన దైవసందేశాన్ని క్రమపద్ధతిలో వ్రాయడం ఉత్తమమని గ్రహించాడు. మరో వచనాన్ని చూడండి.

**నిన్ను పంపువారికి నీవు సత్యవాక్యములతో ప్రత్యుత్తరమిచ్చునట్లు సత్యప్రమాణము నీకు తెలియజేయుటకై ఆలోచనయు తెలివియుగల శ్రేష్ఠమైన సామెతలు నేను నీకొరకు రచించితిని.**

**సామెతలు 22:20-21.**

మనకివ్వబడిన వాక్యము సత్యమని తెలుసుకొని ఆ సత్యమును నమ్మునట్లు ఈ విషయాలు వ్రాయబడ్డాయి. వీటితో మనమేమి చేయాలి. దేవుడు ఆయన ఆజ్ఞలను ఉపదేశాలను మరువక ధ్యానించాలని హృదయంమీద వ్రాసుకోవాలని దేవుడు కోరుతున్నాడు. సామెతలు 7:3.



## సువార్తకు లోబడు

**మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై, మెల్కీసెదెకుయొక్క క్రమములోచేరిన ప్రధానయాజకుడని దేవునిచేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను. హెబ్రీ 5:9.**

కొంతమంది ఈ వచనాన్ని ఆధారం చేసుకొని మన నిత్యరక్షణ కొన్ని క్రియలమీద ఆధారపడి ఉందని భోదిస్తారు. మనం చేసే ప్రతి పనిలో ప్రభువైన యేసుక్రీస్తుకు విధేయులమై ఉండకపోతే మనం నిత్యజీవాన్ని స్వతంత్రించుకోలేం. దేవుని ఆజ్ఞలను పాటిస్తూ నడచుకొని **యేసుక్రీస్తును.. నమ్ముకొని...**అనే ఆజ్ఞకు విధేయులమైతే రక్షించబడతాము. **1యోహాను 3:23.**

**ఆయన మనకు ఆజ్ఞనిచ్చిన ప్రకారముగా ఒకనినొకడు ప్రేమింపవలెననదియే.**

**1యోహాను 3:23.**

ఇందులో మారుమనస్సుకూడా ఇమిడి వుంది. అపోస్తలుడైన పౌలు ఆజ్ఞాపిస్తున్నాడు.

ఆ అజ్ఞానకాలములను దేవుడు చూచి చూడనట్టుగా ఉండెను;

ఇప్పుడైతే అంతటను అందరును మారుమనస్సు పొందవలెనని

మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు.

అపో. 17:30-31.

ప్రభువైన యేసు ..పరలోకమునుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై, దేవుని

నెరుగనివారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడనివారికిని

ప్రతిదండన చేయును...

2 థెస్స. 1:8.

విశ్వసించుచున్న మీకు, ఆయన అమూల్యమైనవాడు,

విశ్వసింపనివారికైతే - ఇల్లు కట్టువారు ఏ రాతిని

నిషేధించిరో అదే మూలకు తలరాయి ఆయెను.

మరియు అది అడ్డురాయియు అడ్డుబండయు అయెను. కట్టువారు

వాక్యమున కవిధేయులై తొట్రిల్లుచున్నారు, దానికే వారు

నియమింపబడిరి.

1పేతురు 2:6-8.



తీర్పు దేవుని ఇంటియొద్ద ఆరంభమగు కాలము వచ్చియున్నది:

అది మనయొద్దనే ఆరంభమైతే దేవుని సువార్తకు అవిధేయులైన వారి

గతి యేమవును?

1పేతురు 4:17.

అయినను అందరు సువార్తకు లోబడలేదు

- ప్రభువా, మేము తెలియజేసిన సమాచారమెవడు నమ్మెను. అని

యెషయా చెప్పుచున్నాడు గదా?

రోమా 10:16.

ఈయన నామమునిమిత్తము సమస్తజనులు విశ్వాసమునకు

విధేయులగునట్లు

ఈయన ద్వారా మేము కృపను అపోస్తలత్వమును పొందితిమి.

రోమా 1:5.

సమస్తమైన అన్యజనులు విశ్వాసమునకు విధేయులగునట్లు,

అనాదినుండి రహస్యముగా ఉంచబడి

యిప్పుడు ప్రత్యక్షపరచబడిన మర్మము, నిత్యదేవుని ఆజ్ఞప్రకారము
ప్రవక్తల లేఖనముల ద్వారా వారికి తెలుపబడినవి.
ఈ మర్మమును అనుసరించియున్న నా సువార్త ప్రకారముగాను,
యేసుక్రీస్తును గూర్చిన ప్రకటన ప్రకారముగాను...

రోమా 16:25-26.

ముగింపులో, ప్రభువైన యేసుక్రీస్తునందు విధేయతద్వారాగాని (దేవుని క్రియద్వారా గాని) విశ్వాసముంచుట రక్షింపబడుటకవసరం.

మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది
మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన
కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.

ఎఫెసీ 2:8-9.